ప్రత్యుత్పత్తి - మొక్కల్లో అలైంగిక ప్రత్యుత్పత్తి

1. లైంగికోత్పత్తిలో తర్వాత తరం మొక్కల్లో కొత్త లక్షణాలు ఏర్పడటానికి కారణం _____.
2. సంయోగ బీజాల ఉత్పత్తి , సంయోగం _____ ప్రత్యుత్పత్తిలో జరగదు.
3. శిలీంధ్రాల అలైంగికోత్పత్తిలో ప్రత్యేక నిర్మాణాలలో _____ చాలా సంఖ్యలో ఉంటాయి.
4. చేమంతి మొక్క సాధారణంగా _____ ద్వారా వ్యాప్తి చెందుతుంది.
5. రణపాల ఆకుపై ఉండే మొగ్గలను _____ అంటారు.
6. అంటుకట్టు విధానంలో కొమ్మ అంటు _____ మొక్కను చేర్చి ఉండగానే వేళ్లను ఉత్పత్తి చేస్తుంది.
7. రెండు అంటుకట్టిన భాగాలు కలిసే చోట _____ ఏర్పడి ఆ రెండు అంట్లు కలుస్తాయి.
8. మొక్క కణం నుంచి పూర్తిగా ఒక మొక్క ఏర్పడే శక్తిని _____ అంటారు.
9. కణజాల వర్ధన పద్ధతులను _____పరిస్థితుల్లో పంకిల పడకుండా అవలంబిస్తారు.
10. _____ ను వర్ధన యానంలో ఉపయోగించి సామాన్యంగా ఏకస్థితిక మొక్కలను తయారు చేస్తారు.
11. జనక జీవుల లక్షణాలు మార్పిడి జనకతరం నుంచి ఈ తర్వాత తరానికి _____ మార్పిడి వల్ల జరుగుతుంది.
12. ఏ జనకునిలోనూ లేని కొత్త లక్షణాలు తర్వాత తరం జీవిలో కనిపించడానికి కారణం _____.
13. సంయోగ బీజాలు ఏర్పడటం _____ ప్రత్యుత్పత్తిలో ఎక్కువగా ప్రమేయం ఉండేది.
14. కాండం ఛేదనంలో కాండానికి ఏటవాలుగా గాయం చేసే స్థలం _____.
15. అంటుకట్టడంలో ఉంగరం మాదిరిగా బెరడును కాండం కింది భాగంలో తీయటానికి కారణం _____.
16. అలంకరణకు, ఉద్యానవన మొక్కల అభివృద్ధికి ఉపయోగించే ప్రత్యుత్పత్తి విధానం _____.
17. ఈస్ట్‌లో సాధారణంగా జరిగే అలైంగికోత్పత్తి విధానం _____.
18. కరివేపాకు, వేప మొక్కల్లో శాఖీయోత్పత్తికి తోడ్పడేవి _____.
19. _____ లో కొనిడియోఫోర్ అనే నిర్మాణం చివర సిద్ధ బీజాలు ఏర్పడతాయి.
20. ద్విదావిచ్ఛిత్తి ద్వారా అలైంగిక ప్రత్యుత్పత్తి జరిపేవి _____.
21. బంగాళదుంప రూపాంతరం చెందిన _____.
22. వేళ్ల ఛేదనం ద్వారా శాఖీయోత్పత్తి జరిపే మొక్క _____.
23. ఒక జీవి తనలాంటి మరోతరం జీవులను ఉత్పత్తి చేయగల శక్తిని _____ అంటారు.
24. శిలీంధ్రాల్లో సిద్ధ బీజాలు ఏర్పడే పద్ధతిని _____ అంటారు.
25. కాండంపై పత్రం వచ్చే భాగాన్ని _____అంటారు.
26. కాండం చివర భాగంలో ఉన్న కోరకంను _____ అంటారు.

27. మొక్క పెరుగుదలకు సహాయపడే కోరకాలను _____ అంటారు.
28. పుష్పాలు ఇచ్చే కోరకాలను _____ అంటారు.
29. బంగాళదుంపలో పూర్తి మొక్క _____ భాగం నుంచి అభివృద్ధి చెందుతుంది.
30. మొక్కల కణజాల వర్ధన పద్ధతిని కనుగొన్న శాస్త్రవేత్త _____.
31. కణజాల వర్ధనంలో ఏ మొక్క నుంచి కణాలను వేరుచేసి తీస్తామో దానిని _____ అంటారు.
32. కణజాల వర్ధనంలో కణాలు విభజన చెంది ఏర్పడే నిర్దిష్ట ఆకారంలేని కణ సముదాయాన్ని _____ అంటారు.
33. కణజాల వర్ధనంలో ఏకస్థితిక మొక్కలను అభివృద్ధి చేయడానికి_____ ను ఏకస్థితిక గుణానికి ఎంచుకుంటారు.
34. కణజాల వర్ధనంలో ఏకస్థితిక మొక్కలను పెంచిన శాస్త్రవేత్తలు _____ , _____.
35. అండాశయంలో పెరగని పిండాలని వర్ధన యానంలో పెంచడాన్ని _____ అంటారు.

జవాబులు

1. క్రోమోజోములు; 2. అలైంగిక; 3. సిద్ధబీజాలు; 4. పిలక మొక్కల; 5. పత్రోపరిస్థిత మొగ్గలు; 6. తల్లి; 7. కణ జాలం; 8. టోటిపొటెన్సీ; 9. సూక్ష్మ జీవరహిత; 10. పరాగరేణువుల; 11. జన్యుపదార్థ; 12. క్రోమోజోమ్‌ల కలయిక; 13. లైంగిక; 14. కణుపు కింద; 15. ఆహారం కింద భాగానికి ప్రసరణ తగ్గించడానికి; 16. శాఖీయోత్పత్తి; 17. కోరకీభవనం; 18. వేరుమొగ్గలు; 19. ఆస్పర్జిలస్; 20. బ్యాక్టీరియా/ యుగ్లీనా; 21. కాండరీ; 22. క్యారట్; 23. ప్రత్యుత్పత్తి; 24. స్టోరులేషన్; 25. కణుపు; 26. అగ్రకోరకం; 27. శాఖీయ కోరకాలు; 28. పుష్పకోరకాలు; 29. కన్నులు; 30. హెబర్‌లాండ్; 31. ఎక్స్‌ప్లాంట్; 32. కాల్లస్; 33. పరాగరేణువులు; 34. షిప్రగుహ, సతీష్ మహేశ్వరి; 35. పిండ సంరక్షణ.